

# కనులు కనులతో కలబడితే

## జి. భవానీకృష్ణమూర్తి

**హేండ్** బ్యాగ్ భుజాన వేసుకుని "అమ్మా! నేను కాలేజీకి వెడుతున్నా. తలుపేసుకో" హడావిడిగా బయలుదేరింది ప్రభ. బస్టాండులో బస్సుకోసం ఎదురు చూస్తూ నిలబడింది.

'ఏమండోయ్ ఇటు చూడండీ !
ఒక్కసారి ఇటు చూశారంటే
మీ సొమ్మేమీ పోదండీ........'

తనని ఉద్దేశించే పాడుతున్నారని గ్రహించి చివ్వున తల తిప్పి చూసింది.

చేతిలో వున్న మేగ్జైన్‌లోకి తల దూర్చుకుని. ఓరకంట తనని చూస్తున్న హిప్పీజుట్టు కుర్రాణ్ణి కళ్ళురిమి చూసింది. 'జీన్స్ పేంటు. టీషర్టుతో అందంగా. టిప్ టాప్‌గానే వున్నాడు. కానీ బుద్ధి మాత్రం తేలిక బుద్ధి.' కోపంగా పళ్ళు కొరుక్కుంది.

ఆమె ఉగ్ర రూపాన్ని చూసి గుటకలు మింగుతూ మరో వైపుకి తల తిప్పుకున్నాడతను.

బస్సు రావడంతో తాత్కాలికంగా ఆ విషయాన్ని మరిచి పోయింది ప్రభ.

* * * *

## దీపాల మొహాలు

దట్టంగా ముసిరిన చీకట్లు
నదిని కప్పేసి
నల్లటి నవ్వుగా నది హోరుని
వికసిస్తున్నాయి
మెలితిరిగే అలల అంచులకి
చెమ్కీ తళుకులు అద్దిన
ఎలక్ట్రిక్ స్తంభాలపైని దీపాలు
మొహాలు కనపడక
మొహమొహాలు చూసుకొంటున్నాయి—
ఇతర్లకి ప్రాముఖ్యం కట్టబెట్టి
వెలవెలాపోయే కొన్ని జీవితాల్లాగే

—ఎస్. ఎ. రవూఫ్

బస్టాండులో నిలబడి అసహనంగా, విసుగ్గా బస్సుకోసం ఎదురుచూస్తోంది ప్రభ.

ఏమండోయ్, ఇటు చూడండీ
ఒక్కసారి ఇటు చూశారంటే
మీ సొమ్మేమీ పోదండీ—

రెండు రోజులనుంచి ఉదయం కాలేజీకి వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు అరిగిపోయిన గ్రామఫోను రికార్డులా అదే పాట. ఒక్కక్షణం ఆలోచించి తలతిప్పి చిరునవ్వుతో ఆ అబ్బాయివైపు చూస్తూ

"ఊ! చూశాను చాలా?" అంది.

నీళ్ళు నములుతూ మెలికలు తిరిగిపోవడం మొదలుపెట్టాడతను.

"అదేమిటండీ అలా మెలికలు తిరిగిపోతున్నారు? ఏమైనా జబ్బా, పాపం!" జాలిగాచూపింది.

"అబ్బే! నా కేం జబ్బు? భలేవారే!" ఏడవలేక నవ్వుతున్నట్లు నవ్వాడతను.

"సారీ! నాకలా అనిపించిందిలెండి. నిన్నేమో "నిలువవే వాలుకనులదానా" అంటూ పాడారు. ఈ రోజు "ఒక్కసారి ఇటు చూశారంటే మీ సొమ్మేమీ పోదండీ" అంటూ అర్థించారు. అంటే ఒక స్టెప్ ముందుకొచ్చారన్నమాట. వెరీగుడ్. ఊ! నిలబడ్డాను. మీవైపు చూశాను. రేపు ఏమని పాడదల్చుకున్నారో ఇప్పుడే చెప్పేయండి. చేసేస్తాను. పాపం! మళ్ళీ మీకు శ్రమ ఎందుకు?"

"అబ్బే! రోజూ ఎందుకు పాడతానండీ? నాకింక వేరే పనేమీ లేదనుకున్నారా?"

"ఏమోలెండి. లేదేమో అనుకున్నాను." నవ్వింది ప్రభ.

ఉబ్బి తబ్బిబ్బయిపోయాడు శేఖర్.

"అబ్బ! వెధవ బస్సులు సమయానికి వచ్చి చావ్వు". చిరాగ్గా ముఖం పెట్టి కణతలు రుద్దుకోసాగింది.

"రండి అలా హోటల్లోకి వెళ్ళి కాఫీ తాగివద్దాం" అతని అతి చొరవకి కళ్ళు చిట్లించి చూసింది.

మరుక్షణంలో తనే చొరవగా "పదండి" అంటూ ముందుకి నడిచింది.

చంద్రమండలంమీద అడుగుపెడుతున్నంత సంతోషంగా, గర్వంగా ఆమెవెంట నడిచాడు శేఖర్.

మంచినీళ్ళు తాగి గొంతు సరిచేసుకుని "మీరేం తింటారండి?" ఆమె ఎదురుసీటులో సర్దుకుని కూచుంటూ అడిగాడు.

"ఏదైనా తింటాను" కళ్ళు గుండ్రంగా తిప్పుతూ అంది. మసాలా దోసెలకి ఆర్డరిచ్చాడు. తల దించుకుని అది తినేసి తనే చొరవగా తనకి కావలసిన వాటిని సర్వరుకి ఆర్డరిస్తోన్న ప్రభని గుడ్లప్పగించి చూడడం తప్ప ఏమీ మాట్లాడలేకపోయాడు శేఖర్.

కాఫీ తాగడం అయ్యాక సర్వరు తెచ్చిన బిల్లు చూసి కళ్ళు తేలేసిన శేఖర్ని చూసి కసిగా నవ్వుకుంటూ, పెదవి కొరుక్కుంటూ ఆ నవ్వుని లోలోపలే అణుచుకుంది ప్రభ. అదేమీ గమనించనట్లు తల దించుకుంది.

ఆదుర్దాగా జేబులు తడుముకుని నాలుగు పది రూపాయల నోట్లు బయటికితీసి ప్లేటులో పెట్టి, ఏడవలేక నవ్వుతున్నట్లు ప్రభ వైపు చూసి నవ్వుతూ "పదండి" అంటూ బయటికి నడిచాడు.

"ఇంక నేను ఇంటికి వెళ్ళనా?" అంది అతని అనుమతి కోసం ఎదురుచూస్తున్న దానిలా.

"అప్పుడేనా?" అదోలా ముఖం పెట్టాడు.

"మరేం చేద్దాం. ఇంకోహోటల్ కి వెడదామా?" కొంటెగా నవ్వింది.

"ఇంకో హోటల్ కి ఎందుకు? అలా పార్కులోకి వెళ్ళి కూర్చుందాం" అన్నాడు తడబాటును కప్పిపుచ్చుకుంటూ.

'ఇంకా జలుబు వదల్లేదా నాయనా. పద వదిలిస్తా' అనుకుంటూ "ఓ కే పదండి" అంటూ ఉత్సాహంగా ముందుకు నడిచింది ప్రభ.

ఎవరూ కనిపించని ప్రదేశానికి నడిచి "రండి ఇక్కడ కూర్చుందాం" అన్నాడు.

సంశయిస్తూనే వెళ్ళి కొద్దిదూరంలో కాళ్ళు పక్కకిముడుచుకుని కూర్చుంది ప్రభ.

"రోజూ కాలేజీకి వెళ్ళేటప్పుడుచూస్తూ ఎప్పటికైనామిమ్మల్ని కలిసిమాట్లాడే అదృష్టంలభిస్తుందాని అనుకునేవాణ్ణి. ఇన్నాళ్ళకి ఆ అదృష్టం నన్ను వరించింది."

నిజమా అన్నట్లు కళ్ళు పెద్దవిచేసి చూసింది ప్రభ.

"అవునండీ. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నానండీ. కానీ ఈ రోజుకి నా మీద మీకు దయకలిగింది." అతను దగ్గరగా వచ్చినట్లు గమనించని ప్రభ, ఏకంగా చెయ్యి పట్టుకునేసరికి తత్తరపడింది. వెంటనే స్ప్రింగులా పైకి లేచి బలంగా అతని గడ్డానికి తాకింది ఆమె చెయ్యి.

ఊహించని ఆ హఠాత్సంఘటనకి ఎగిరి అంత దూరాన పడ్డాడు శేఖర్.

"ముక్కూ మొహం తెలియని ఒకఆడపిల్లని ప్రేమిస్తున్నానంటూ వెంటపడ్డానికి సిగ్గులేదూ? జాగ్రత్త!! ఇంకోసారి ఏ ఆడపిల్ల జోలికి అయినా వచ్చావంటే ఎముకలు విరేస్తాను! జాగ్రత్త" అంటూ మరో నాలుగు షాట్లు కొట్టేసరికి నేలకరిచాడు శేఖర్.

సినిమాల్లో హీరోయిన్లు తప్ప ఆడపిల్లలు కరాటే నేర్చుకోవడం పట్ల అట్టే నమ్మకం లేని శేఖర్ ప్రభ చేతి దెబ్బలు తిని ఎముకలు పిండి అయిపోయినట్లు విలవిల్లాడాడు.

మెల్లిగా లేచి కూర్చుని పార్కు గేటు దాటి ఠీవిగా నడుస్తున్న ప్రభని, బుసకొడుతున్న త్రాచులా అటూ, ఇటూ ఊగుతున్న ఆమె పొడవాటి జడనీ చూసి గుటకలు మింగుతూ 'హమ్మ!

ఎంత దెబ్బతీసింది' కోపంగా పళ్ళునూరుకోబోయి దౌడ కలుక్కు మనడంతో ఆ ప్రయత్నం విరమించుకుని లేచి మెల్లిగా బయటికి వచ్చి రిక్షాఎక్కి ఇల్లు చేరుకున్నాడు.

* * *

పెళ్ళిచూపుల పేరుతో సాయంకాలం వచ్చిన పెళ్ళికొడుకుని చూసినప్పటినుంచీ ఒళ్ళంతా భగ్గున మండుతూన్నట్లు అనిపిస్తోంది ప్రభకి.

'పైగా మీ అమ్మాయి నాకు నచ్చిందని నాన్నగారితో వెంటనే చెప్పడానికి సిగ్గు ఎలా లేకపోయిందో? ఏడాది క్రితం నేను కొట్టిన దెబ్బలకి ప్రతీకారం తీర్చుకోడానికి కాకపోతే ఈ పెళ్ళికి ఎందుకు ఒప్పుకున్నట్లు అతను!?

ఆడదంటే అంత చీప్‌గా ఊహించే అతనికి భార్య కావడం కంటే చావడం నయం! ఇప్పటిదాకా ఎంతమంది ఆడవాళ్ళ వెంటపడ్డాడో? ఆనాటి సంఘటన నాన్నగారితో చెప్పి అతన్ని చచ్చినా పెళ్ళిచేసుకోనని నాన్నగారితో చెప్పేస్తాను' అని నిశ్చయించుకున్నాకగాని నిద్రపట్టలేదు ప్రభకి.

మరునాడు ఫ్రెండు ఇంటికి వెళ్ళొస్తానని తల్లికి చెప్పి బయలుదేరింది ప్రభ. మెల్లగా నడుచుకుంటూ తను చేస్తున్న ఉద్యోగ ప్రయత్నాలను గురించి ఆలోచిస్తోంది.

"ప్రభా!" అన్న పిలుపు విని చివ్వున తలతిప్పి చూసింది. ఎదురుగా శేఖర్! ఆమెలో అతనిపట్ల అంతర్లీనంగా ఉన్న కోపం బుస్సున పొంగింది. నిప్పులుకురిసే కళ్ళతో అతనివైపుచూసింది.

"ప్రభా! ప్లీజ్! పది నిముషాలు అలా పార్కులో కూర్చుందాం. నీతో చాలా మాట్లాడాలి." అర్థింపుగా అన్నాడు.

"ఏం? ఆ రోజు తిన్నవి చాల్లేదా?" కఠినంగా అంది.

"ప్రతీకారం తీర్చుకోడానికి వీలుంటుందని మీరీ పెళ్ళికి ఇష్టపడినా మిమ్మల్ని పెళ్ళాడడానికి నేను సిద్ధంగా లేను. ఆ విషయం మీ నాన్న గారికి తెలియజేయమని మా నాన్నగారితో చెప్పానుకూడా."

"సారీ ప్రభా! ఆ రోజు జరిగిన దానికి చాలా సిగ్గుపడుతున్నాను ప్లీజ్! ఒక్క ఐదు నిముషాలు." ప్రతిమాలుతున్న ధోరణిలోవున్న అతని గొంతుచూసి మొండిగా తిరస్కరించలేకపోయింది ప్రభ.

"పదండి" అంటూ పార్కు వైపు నడిచింది. గతంలో తాము కూర్చున్న ప్రదేశానికే దారితీశాడు శేఖర్.

"ప్రభా! ఆ రోజు అతిగా ప్రవర్తించినందుకు చాలా సిగ్గుపడుతున్నాను. కానీ. ప్రభా! ఒక్క విషయం నువ్వు గుర్తుంచుకోవాలి. బాధ్యతలేని ఆడేపాడే వయస్సు. ఫలానా సినిమాలో ఫలానా హీరో హీరోయిన్‌ని ఏడిపించిన విధంగా మనమూ చేద్దాం అన్న ఆరాటమే తప్ప ఆడదంటే అలుసు అన్న భావంతో నీపట్ల అలా ప్రవర్తించలేదు నేను. డైరెక్టరు చెప్తున్నాడు కనుక సినిమాల్లో హీరోయిన్లు కరాటే ఫైట్ చెయ్యగలుగుతున్నారుగానీ. నిజ జీవితంలో ఆడపిల్లలకి అంత ధైర్యం. చొరవ లేవని అనుకుంటున్న నా అభిప్రాయం తప్పని నిరూపించి. నా కళ్ళు తెరిపించావు. నీ లాంటి స్త్రీని భార్యగా పొందడం నా అదృష్టంగా భావించి మీ నాన్నగారికి వెంటనే నా అంగీకారాన్ని తెలియజేశానే గానీ నీ మీద ప్రతికారం తీర్చుకోవడానికి కాదు. రియల్లీ! నాతో జీవితం పంచుకోవడం నీకిష్టం లేకపోయినా పరవాలేదుగానీ. బాధ్యత తెలియని చదువుకునే రోజుల్లో చేసిన ఆ తెలివితక్కువవల్ల నా మీదవున్న దురభిప్రాయాన్ని మార్చుకోమని అర్థిస్తున్నాను."

అతని గొంతులోని పశ్చాత్తాపానికి. నిజాయితీకి ప్రభ మనస్సులోని కోపం పూర్తిగా చల్లారిపోయింది! నిప్పులు కురిసే


ముత్యాలసరం
సచిత్ర వారపత్రిక
నవ్యతకు నాణ్యతకు
నాంది పలికే
నవరాగ మాలిక
నవరసాల సారం
ముత్యాలసరం
సచిత్ర వారపత్రిక
అతి త్వరలో
మీ కరకమలాలను
అలంకరించబోతోంది
ముత్యాలసరం
సచిత్ర వారపత్రిక
వెల: ఒక రూపాయి మాత్రమే
ఆగష్టు 2 వ వారానికి
మీకు కనువిందు
చేస్తుంది
వివరాలకు: ముత్యాలసరం, సచిత్ర వారపత్రిక
93-కోడంబాకం హైరోడ్, మద్రాసు-600034

# "ట్రిపోలీ" నగర సౌందర్యము

[ఉత్తర ఆఫ్రికా ఖండంలోని మధ్యధరా సముద్రతీర దేశాలలో ఒకటి లిబియా దేశం. ఇది అరబ్ దేశం. దీని రాజధాని నగరమే ట్రిపోలీ]

పద్దెనిమిదేళ్ళతో
ముద్దులొలికే పిల్ల
అద్దాల చెక్కిళ్ళ
మెరిపించు మెరుపైన
మిద్దెలున్నవి ఇచట.

నునుపు దారులలోన
కేదారముల బోలు
రంగురంగుల "కార్ల-
బారు"లున్నవి ఇచట
"బారులే" లేవిచట.

బీచ్ లందునజూడ అర్ధ-
నగ్నరాణులు గలరు!
వయసు కోరికలెక్కి-
అలలపై తేలేరు.

నాలి అంచులనుండి
లవణ నీటి బిందులు రాల
సొగసు పీణియ నొక్కి-
ఇసుకపై వాలేరు.

కనుబొమలు రిక్కిస్తు
కనుల కైపెక్కిస్తు
కలకంఠులెందరో
కార్లు నడిపేరు.

ఒంపు సొంపులతోడ
ఒత్తైన కురులను
ఒడిబెట్టి తడిబెట్టి
ఒయ్యారముగ జుట్టి.

నాగ కుబుసము వంటి
నలుమూల పటమును
నడినెత్తిపై నుండి
వాటంగా గట్టి.

గుప్తానులను దాల్చి
ఇన్ షర్ట్ లను వేసి
పైట అడ్డము లేని
ఎత్తు గుండెలు "బ్రా"లో
కట్టి మోయగలేని
వయసు దాయగలేని.

రమణులెందరో వుండ
రాజవీధుల నిండ
రకరకాలుగ ఎండ
రంగులు మారుచునుండ

ఈ అరబి కన్నెల "కులుకు"
నా మధ్యధరలోని "తళుకు"
ఈ అరబి యువతుల "రంగు"
నా మధ్యధరలోని "పొంగు"

వ్యక్తిగత వాణిజ్యమంటు అసలే లేదు
ప్రభుత్వాంగడులే అక్కడక్కడ గలవు
Wage workers are the
partners
అను నినాదం అన్ని చోటుల గలదు.

ఓడ రేవులనిండ
వాణిజ్యములు పండు
దిగుమతులు రాకున్న
ప్రజల కడుపులు ఎండు.

[మరో పదేండ్లకు ఈ దిగుమతులు ఈ దేశానికి అవసరం లేకపోవచ్చు]

# నా తెలుగోళ్ళ వాకిళ్ళకు....

నా తెలుగోళ్ళ వాకిళ్ళకు
కడుతున్నాను "గవాక్షభరణం"
ఇదే నా నవ వత్సర శుభాకాంక్ష
కవితా సుమతోరణం!

మాతృదేశ మొదిలిపెట్టి
ఎక్కువెట్టి వదలినట్టి
రామబాణ మట్టునేను
గాలి మోటరులనెక్కి గగనాలను
తేలుకొంటు తూలుకొంటు
చుక్కల లోకం దాటి
ధ్రువతారను గోటమీటి.

లిబియాంగన "అర్ధబలపు"
కౌగిలిలో చిక్కినాను
అనుక్షణం జన్మభూమి
జ్ఞాపకాల వృక్కినాను.

మన భారతభూమి "బైండు బుక్కు"
అందులోన దాగివున్న
నా జీవిత పుటలపైన
మధ్యధరాంగ సవ్వడి
ధ్వని ముద్రణ చేసుకొంటు
పయనించే చిన్నవాణ్ణి
అనుభవపు అన్నమ్ము
తక్కువ తిన్నవాణ్ణి

"రత్నగర్భ" మనదేశం
"అగర్భ" దరిద్రుణ్ణి నేను
డబ్బుకోసం—
దేశం దాటిన నేను
మీ దివ్య సన్నిధికి నా-
సందేశం పంపిస్తున్నాను.

"ఈదేశం నాది నీది మనది
ఈ మనుషులు నా వాళ్ళు
నీవాళ్ళు మనవాళ్ళు"
అనే మంచి మనసు
మహావృక్ష "మొదళ్ళు"గ
మన "మెదళ్ళు"
పెనవేసుకుపోవాలని
పొదరిల్లుగ అల్లుకోవాలని
క్షణక్షణం తలపోసే
తెలుగోణ్ణి తెలంగాణవోణ్ణి

"ఈ నవవత్సర తొలిరోజున
నా మదిలోపలి మమతలన్ని
మీ సన్నిధి గుమ్మరింతు
మీ మంచికి భగవంతుని
రేయి పవలు సునుతింతు."

—పి. వి. మూర్తిరాజు

★ ★

ఆ కళ్ళు ఆత్మీయతను కురిపించసాగాయి. అప్రయత్నంగానే ఆమె కళ్ళు క్రిందికి వాలిపోయాయి.

"ప్రభా! నిన్ను చూసే వరకూ పెళ్ళికూతురివి నువ్వే నన్న విషయం నాకు తెలియదు. నిన్ను చూశాక నా పొరపాటుని సరిదిద్దుకునే అవకాశం వచ్చిందని ఎంతో సంతోషించాను. నీ కిష్టం లేకపోతే అది నా దురదృష్టం. నీ కిష్టమైన వ్యక్తితో నీ పెళ్ళి. నాకు రాసిపెట్టి వున్న అమ్మాయితో నా పెళ్ళి జరక్కమానదు. నువ్వెక్కడున్నా సుఖంగా, సంతోషంగా, ఉండాలని ఆశించే ఈ మిత్రుణ్ణి అప్పుడప్పుడు గుర్తు చేసుకుంటూండు. వస్తా" గబగబా వెళ్ళిపోతున్న శేఖర్ "శేఖర్" అన్న ప్రభ పిలుపు విని టక్కున ఆగిపోయాడు.

ముందుకి నడిచి అతన్ని తాకుతున్నట్లుగా నిలబడి "సారీ శేఖర్. గతంలో జరిగిన సంఘటనవల్ల నేనా విధంగా ఆలోచించడంలో తప్పులేదనుకుంటాను. నీలో నేనూహించని మార్పు వచ్చిందని తెలియకపోవడంవల్ల నాన్నగారితో నా అయిష్టాన్ని తెలియజేయడం జరిగింది. మనిద్దరికే రాసిపెట్టి వుండడం వల్ల

నేమో మన ప్రమేయం లేకుండానె ఈ పెళ్ళి చూపులు ఏర్పాటు అయ్యాయి. మేరేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్ అంటారు; ఇదే నేమో ? దైవ లిఖితాన్ని తప్పించడానికి మన మెవరం ?" తన చెయ్యి అతని భుజాన్ని గుచ్చిపట్టుకుని వుందనికూడా గ్రహించని తన్మయావస్థలో వుంది ప్రభ.

ఆమెచేతిని తన చేతిలోకి తీసుకుని మృదువుగా నొక్కుతూ "థాంక్యూ ప్రభా. థాంక్యూ వెరీమచ్. నేనిలా మంచిగా మారే నంటే దానికి కారణం నువ్వే ప్రభా; నీలాగ స్త్రీలందరూ తమని తాము రక్షించుకోగల శక్తి కలిగివుంటే ఆమె వైపు కన్నెత్తి చూడ్డానికి కూడా భయపడతాడు పురుషుడు. తామేదో అబలలం అని స్త్రీలు భయపడుతున్న కారణంగానే పురుషులు మరింత విచ్చలవిడిగా ప్రవర్తిస్తూ మానవత్వాన్ని మంటకలుపుతున్నారు. ఈనాటి యువతులకి నువ్వు మార్గదర్శివై యువకుల్లోని పైశాచిక ప్రవృత్తిని రూపుమాపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ప్రభా! ఆడదాన్ని అలుసుగా చూసే పురుషులకి కనువిప్పు కలిగించి ఆడదంటే ఆదిశక్తి అని తెలియజెప్పాలి." దృఢంగా పలికాడు శేఖర్.

సగ్గున పైకి లేచి అతన్ని అల్లంత దూరానికివిసిరికొట్టిన ఆమె చెయ్యి పైకి లేచి సుతిమెత్తగా అతని చెంపలు నిమిరింది. అప్పుడు కోపం వల్ల ఎర్రబడిన ఆమె ముఖం ఇప్పుడు సిగ్గువల్ల కంది ముద్దమందారం అయింది.

మెల్లగా తలెత్తి అతని ముఖంలోకి చూసి అతని చూపులతో తన చూపులు ఒక్కటిబడిపోవడంతో తడబడి చప్పున అతని గుండెల్లో ముఖం దాచుకుంది. అతని చేతులు ఆమె నడుం చుట్టూ పెనవేసుకున్నాయి. పెదవులు ఆమె ఫాలభాగాన్ని మెత్తగా స్పృశిస్తున్నాయి.


సినీతారలు

మీకు నచ్చే నలుగురి తారల సెక్సీ ఫొటో సెట్ 10 రూ.
మీరు మెచ్చే ఒక నటి.నటుడి ఫొటో సెట్ 5 రూ.
నటీనటుల అడ్రసులుగల డైరీ 2 రూ.
కావలసినవారు M.O.చేయుండి.

వై.కె.మూర్తి
దాసరివారివీధి.విజయవాడ.2.

ఉషారాణి పబ్లికేషన్స్,
రాయలం—534 208
గణితమున్న ఆశక్తి కలిగించు
శ్రీ టి. సత్యనారాయణరాజుగారి రచనలు అమ్మకమునకు సిద్ధముగానున్నవి. V.P. లేక M.O.ద్వారా పై అడ్రసునుండి పొందవచ్చును.

| | |
|---|---|
| వేదగణితము (ఇంగ్లీషు) | రు. 10-00 |
| వేదగణితము (తెలుగు) | రు. 10-00 |
| గణితములో గమ్మత్తులు | రు. 3-00 |
| అంకెలతో ఆడుకోండి | రు. 3-00 |
| బ్యాంకు పరీక్షల కొరకు | రు. 5-00 |
| పది రోజులలో గణితాన్ని నేర్చుకోండి | రు. 2-25 |

సమగ్రమైన వార్తలకు,
సముచితమైన వ్యాఖ్యలకు,
సునిశితమైనసంపాదకీయాలకు, సుందరమైన వ్యాసాలకు

ఆంధ్రజ్యోతి

దినపత్రిక చదవండి!

ఆపరేషను, ఇతర వైద్య చికిత్సలతో నిరాశచెందిన సోదర, సోదరీ మణులు అనేకులు మాసలహాలచే సంతానవంతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు.
స్త్రీ. పురుష
వంధ్యాదోష నివారణా నిపుణులు.

మీకు బేబి/బాబు కావాలా



వివరములు ఉచితం
పోస్టు ద్వారా చికిత్స గలదు.. ఈ మాసము లో స్వయముగా సంప్రదించుటకు

— తెనాలి —
గురువారం, ఆదివారం } మధ్యాహ్నం.. గం. 12-00 నుండి సాయంత్రం.. గం. 5-00 వరకు

— విజయవాడ —
మంగళవారం, బుధవారం, శనివారం } మధ్యాహ్నం.. గం. 12-00 నుండి సాయంత్రం.. గం. 5-00 వరకు

శ్రీనాగార్జున మూలికా కుటీరం
రైల్వేస్టేషనువద్ద., రామాలయంవీధి, తెనాలి. 522 202.. / 7వ లైను కేదారేశ్వరపేట విజయవాడ. 520 003..

నవజ్యోతి నవలా కుసుమాలు

—చిట్టారెడ్డి సూర్యకుమారి
సూర్యచంద్ర — చిత్రభూమి సీరియల్ రు 15-00
రాగజ్వాల — ఆంధ్రపత్రిక సీరియల్ రు 15-00
సంగీత — ఆంధ్రభూమి సీరియల్ రు 10-00

లల్లాదేవి
తిరు-చరణాలు — ఆంధ్రపత్రిక సీరియల్ రు 20-00
ఛత్రపతి శివాజీ — డైరెక్టు నవల రు 20-00
శ్వేతనాగు — ఆంధ్రప్రభ సీరియల్ రు 20-00

పోలాప్రగడ రాజ్యలక్ష్మి
ఖైదుచీకటి-ఆటువేరు — ఆంధ్రజ్యోతి సీరియల్ రు 15-00

పొట్టి బండ్ల విజయలక్ష్మి
ప్రేమానందలహరి — విజయ సీరియల్ రు 20-00

శ్రీమతి సూర్యాకాంతం (సినీనటి) ఇంటింటి వంటలు రు 15-00

పుస్తకం ధరతో 10/- రూపాయలు M.O. చేయండి మిగిలిన మొత్తానికి V.P.P. లో పుస్తకం పంపగలము.

నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరురోడ్, విజయవాడ 2

NAVRANG